ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ.17.02.2025 సమయం. 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. MSMEల కోసం మ్యూచువల్ క్రెడిట్ గ్యారెంటీ పథకాన్ని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈరోజు ముంబైలో ప్రారంభించారు.
2. నూతన జాతీయ విద్యా విధానంలో రెండు కొత్త అంశాలు చేర్చినట్లు కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ అన్నారు.
3. 26 రాష్ట్రాలు , మూడు కేంద్ర పాలిత ప్రాంతాల్లోని 152 పట్టణ స్థానిక సంస్థల్లో పట్టణ నివాస భూముల సర్వే - నక్షా పథకాన్ని కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ రేపు మధ్యప్రదేశ్‌లో ప్రారంభిస్తారు.
4. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలంగాణకు పెద్ద ఎత్తున నిధులు , ప్రాజెక్టులు కేటాయించారని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి అన్నారు.

**MUMBAI - FINMIN**

MSMEల కోసం మ్యూచువల్ క్రెడిట్ గ్యారెంటీ పథకాన్ని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈరోజు ముంబైలో ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మంత్రి... ఎంఎస్ఎంఈ లకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ పథకం వల్ల MSMEలకు మెషినరీ లేదా పరికరాల కొనుగోలు కోసం 100 కోట్ల రూపాయల వరకు రుణాలు మంజూరు అవుతాయని చెప్పారు. MSME ల్లో నమోదు చేసుకుంటున్న పెట్టుబడిదారులకు భారత్ మంచి లాభాలను అందిస్తోందని మంత్రి తెలిపారు.

**సౌండ్ బైట్ ... నిర్మలా సీతారామన్**

పెట్టుబడులు మంచి రాబడిని ఇచ్చే వాతావరణం ఇప్పుడు భారతదేశంలో ఉందని అన్నారు.

ప్రభుత్వం అనుకూలమైన విధానాల ద్వారా రక్షణ తయారీ రంగానికి మద్దతునిస్తోందని మంత్రి తెలిపారు. దీని ఫలితంగా భారతదేశ రక్షణ ఎగుమతులు 24 వేల కోట్ల రూపాయలకు పైగా పెరిగాయని, మహారాష్ట్ర - రక్షణ తయారీకి కేంద్రంగా అభివృద్ధి చెందుతోంద ని నిర్మలా సీతారామన్ తెలియజేశారు.

**NSD**

**PRADHAN**

జాతీయ విద్యా విధానంలో రెండు కొత్త అంశాలు చేర్చారని , ఇవి ఉద్యోగార్థులను మాత్రమే కాకుండా ఉద్యోగాలు ఇచ్చే వారిగా కూడా తీర్చిదిద్దుతాయని కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ అన్నారు . న్యూఢిల్లీలోని ఢిల్లీ యూనివర్శిటీ హిందూ కళాశాల 126వ వ్యవస్థాపక దినోత్సవాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తూ మంత్రి ... దేశంలోని యువతకు ఉద్యోగ భద్రత , గౌరవప్రదమైన జీవనం, ఆర్థిక సాధికారత అవసరమని పునరుద్ఘాటించారు.

**సౌండ్ బైట్ ... ధర్మేంద్ర ప్రధాన్**

దేశ వ్యాప్తంగా మరిన్ని పరిశోధనలను నిర్వహించడానికి ప్రభుత్వం కృషి చేస్తోందని ప్రధాన్ చెప్పారు. అనుసంధాన్ నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్‌ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావిస్తోందని, భారతీయ పరిశ్రమకు లక్ష కోట్ల రూపాయల వడ్డీ లేని రుణం అందుబాటులో ఉందని అన్నారు. ఈ నిధులను ప్రభుత్వం పరిశోధనలు, ఆవిష్కరణలకు వినియోగిస్తుందని మంత్రి చెప్పారు.

**NEWS POOL**

**NAKSHA - LAND RECORD**

26 రాష్ట్రాలు , మూడు కేంద్ర పాలిత ప్రాంతాల్లోని 152 పట్టణ స్థానిక సంస్థల్లో పట్టణ నివాస భూముల సర్వే - నక్షా ని - కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ రేపు మధ్యప్రదేశ్‌లో ప్రారంభి స్తారు. పట్టణ ప్రాంతాల్లో భూమి యాజమాన్యం ఖచ్చితమైన , విశ్వసనీయ పత్రాలు భూమి రికార్డులను సృష్టించడం , నవీకరించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం. దీనివల్ల ప్రజల జీవన సౌలభ్యం, పట్టణ ప్రణాళిక మెరుగుప డుతుందని, భూ

వివాదాలు తగ్గుతాయని మంత్రిత్వ శాఖ పేర్కొంది. ఆస్తి రికార్డు నిర్వహణ కోసం IT ఆధారిత వ్యవస్థ పారదర్శకత, సమర్థత, స్థిరమైన అభివృద్ధికి తోడ్పడుతుందని కూడా తెలిపింది.

**NSD**

**CONFERENCE**

సరిహద్దు భద్రతా దళం - BSF, బంగ్లాదేశ్ సరిహద్దు దళం – BGB ల మధ్య 55వ డైరెక్టర్ జనరల్ స్థాయి సరిహద్దు సమన్వయ సదస్సు ఈరోజు న్యూఢిల్లీలో ప్రారంభమైంది. ఈ సదస్సు నాలుగు రోజుల పాటు జరుగుతుంది. BSF ప్రతినిధి బృందానికి BSF డైరెక్టర్ జనరల్ దల్జిత్ సింగ్ చౌదరి నాయకత్వం వహిస్తుండగా, BGB ప్రతినిధి బృందానికి BGB డైరెక్టర్ జనరల్ మేజర్ జనరల్ మహ్మద్ అష్రఫుజ్జామాన్ సిద్దిఖీ నేతృత్వం వహిస్తున్నారు. సరిహద్దు రక్షక దళాల మధ్య మెరుగైన సమన్వయం కోసం చర్చి స్తారు. బంగ్లాదేశ్‌కు చెందిన కొందరు BSF సిబ్బంది, భారతీయ పౌరులపై దాడులను నిరోధించడం , సరిహద్దు నేరాలను నిరోధించే మార్గాలు, ఒకే వరుస కంచె నిర్మాణం , బంగ్లాదేశ్‌లో భారత తిరుగుబాటు బృందాలపై చర్యలు, సరిహద్దు మౌలిక సదుపాయాలకు సంబంధించిన సమస్యలపై కూడా చర్చి స్తారు. గత ఏడాది మార్చిలో ఢాకాలో BSF-BGB సరిహద్దు సమన్వయ సదస్సు జరిగిన సంగతి తెలిసిందే.

**NEWS POOL**
**KISHAN REDDY:**

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలంగాణకు పెద్ద ఎత్తున నిధులు , ప్రాజెక్టులు కేటాయించారని కేంద్ర బొగ్గు , గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి అన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం రాష్ట్రంలో మౌలిక సదుపాయాల నిర్మాణా నికి, సామాజిక-ఆర్థిక అభ్యున్నతి కి, తెలంగాణ సమగ్ర అభివృద్ధికి స్థిరంగా ప్రోత్సాహ న్ని అందిస్తున్నట్లు చెప్పారు . పార్లమెంటులో కేంద్ర ఆర్థిక మంత్రి ఇటీవల చేసిన ప్రసంగం లో ప్రతిపక్ష పార్టీలు నివ్వెరపోయేలా రాష్ట్రంలో వివిధ రంగాలలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రస్ఫుటం చేశారన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం తెలంగాణకు కేటాయించిన భారీ నిధులు , ప్రాజెక్టులను వెల్లడించారన్నారు. కేంద్ర ప్రభుత్వం పీఎం మిత్రా పథకం కింద వరంగల్‌లో

కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్క్ ఏర్పాటుకు అనుమతి ఇచ్చింద ని, అలాగే ఎన్ఐసీడీ కార్యక్రమం కింద 2 వేల 361 కోట్ల రూపాయల వ్యయం తో జహీరాబాద్ ఇండస్ట్రియల్ నోడ్ అభివృద్ధిని కూడా మంజూరు చేసిందని కిషన్ రెడ్డి సామాజిక మాధ్యమ ట్విట్టర్ లో తెలిపారు.

**PN**

**ADI MAHOTSAV [FOR PARIKARMA]**

న్యూ ఢిల్లీలోని మేజర్ ధ్యాన్‌చంద్ స్టేడియంలో “2025 ఆది మహోత్సవ్” జరుగుతోంది. ఈ 10 రోజుల పండుగ మన దేశంలోని గిరిజనుల వైవిధ్యమైన సాంప్రదాయ సంస్కృతిని వివరిస్తుంది. ఆది మహోత్సవ్‌లో 600 మంది గిరిజన కళాకారులు, 500 మంది ప్రదర్శనకారులు పాల్గొంటుండగా, 30 కంటే ఎక్కువ రాష్ట్రాలు , కేంద్ర పాలిత ప్రాంతాల నుంచి 25 గిరిజన ఫుడ్ స్టాల్స్ ఏర్పాటు చేశారు. రాష్ట్రాల నుండి వచ్చిన గిరిజన కళాకారులు తమ చేతి వృత్తులను ప్రదర్శిస్తారు. ఈ మహోత్సవ్ లో గిరిజన పెయింటింగ్‌లు, డ్రై ఫ్రూట్స్, బ్యాగులు, పర్సులు, చెక్క వస్తువులు, చేనేత ఉత్పత్తులు , ఊరగాయలు, అలంకార వస్తువుల ను స్టాల్స్ లో వినియోగదారులు కొనుగోలు చేస్తున్నారు. దేశంలోని గిరిజనలకు జీవనోపాధి కల్పించడం ఆది మహోత్సవ్ ముఖ్య ఉద్దేశ్యం.

**NSD**

## EVE. BJP - SAM PITRODA

చైనాపై కాంగ్రెస్ నేత శామ్ పిట్రోడా చేసిన వ్యాఖ్యలు భారతదేశ గుర్తింపు , దౌత్యం, సార్వభౌమాధికారానికి తీవ్ర దెబ్బ అని బీజేపీ పేర్కొంది. ఈరోజు మీడియా సమావేశంలో పార్టీ సీనియర్ అధికార ప్రతినిధి సుధాన్షు త్రివేది మాట్లాడుతూ , గతంలో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ కూడా ఇలాంటి ప్రకట నసే చేశార ని అన్నారు . ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో భారతదేశం ప్రపంచ వేదికపై శక్తివంతమైన , ప్రభావవంతమైన దేశంగా ఎదుగుతోందని తెలిపారు. దేశ అపూర్వమైన ప్రగతిని , అభివృద్ధిని అడ్డుకునేందుకు అనేక శక్తులు కుట్రలు పన్నుతున్నాయని సుధాన్షు త్రివేది ఆరోపించారు. ప్రపంచంలోని ప్రతి దేశంతో ప్రభుత్వం మంచి , సత్సంబంధాలను కోరుకుంటుందని , అయితే దేశ ఆత్మగౌరవం , భద్రత,

చాలా ముఖ్యమైనవని అన్నారు. గాల్వాన్ లోయలో భారత్-చైనా సైని    కుల మధ్య జరిగిన ఘర్షణలో ప్రాణత్యాగం చేసిన సైనికులను సామ్ పిట్రోడా చేసిన ప్రకటన అవమానించడమేనని సుధాన్షు త్రివేది ఆరోపించారు.

NSD

**CHENNAI - PARA ATHLETIC CHAMPIONSHIP**

చెన్నైలోని జవహర్‌లాల్  నెహ్రూ స్టేడియంలో  23వ జాతీయ పారా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ రేపు ప్రారంభం అవుతుంది. దేశం నలుమూలల నుంచి దాదాపు 1,500 మంది పారా అథ్లెట్లు 155  పోటీలలో పాల్గొంటారు . ఇది దేశంలోని అతిపెద్ద పారా-అథ్లెటిక్స్      పోటీల్లో  ఒకటిగా నిలవనుంది.

**NSD**

**SINGHAL::RZ EP-I 17.02.2025**

**MUMBAI - FINMIN**

Union Minister for Finance and Corporate Affairs Nirmala Sitharaman today launched the Mutual Credit Guarantee Scheme for MSMEs in Mumbai. The finance minister said that this will boost the MSMEs which were focussed upon in the last three budgets. The scheme will facilitate loans up to 100 crore rupees to MSMEs for purchase of machinery or equipment without collateral. The Minister highlighted that India is delivering good returns to investors who are booking profits. Replying to a question, she said that India now has an environment where investments are yielding good returns. She added that the government has supported the defence manufacturing sector through favourable policies. This has resulted in India's defence exports surging to over 24 thousand crores rupees, and Maharashtra is developing as a hub for defence manufacturing.

**<><><><>C PRARTHNA/ MUMBAI/ MAIL/ 1607 HRS.**

**SINGHAL EP-I**

**17.02.2025**

**NAKSHA - LAND RECORD**

Rural Development Minister Shivraj Singh Chouhan will inaugurate the National Geospatial Knowledge-based Land Survey of Urban

Habitations (NAKSHA) in 152 urban local bodies across 26 States and three Union Territories in Madhya Pradesh tomorrow. The programme aims to create and update land records in urban areas to ensure accurate and reliable documentation of land ownership. The Ministry said, this initiative will empower citizens, improve ease of living, enhance urban planning, and reduce land-related disputes. The IT-based system for property record administration will foster transparency, efficiency and support sustainable development.

<><>DIPENDRA/1545

**CONFERENCE**

The 55th Director General level Border Co-ordination Conference between Border Security Forces (BSF) and Border Guard Bangladesh (BGB) began in New Delhi today. The conference will culminate on the 20th of this month. The BSF delegation is led by Director General of BSF Daljit Singh Chawdhary while the BGB delegation is headed by Director General of BGB Maj General Mohammad Ashrafuzzaman Siddiqui. During the conference, border-related issues will be discussed between the Border guarding forces for better coordination. Discussions will also be held on prevention against attacks and assaults on BSF personnel and Indian civilians by Bangladesh-based miscreants, ways to prevent trans-border crimes, construction of single row fence, action against Indian Insurgent Groups (IIGs) in Bangladesh, and issues related to border infrastructure. The last BSF-BGB Border Co-ordination Conference was held in March last year at Dhaka in Bangladesh.

**PRADHAN**

Union Education Minister Dharmedra Pradhan has said that two new features have been added under the National Education Policy that will not only shape job seekers but also job creators. Addressing the 126th Founder’s Day of Delhi University’s Hindu College in New Delhi, the Minister underscored that the youth of the country requires job security, decent living, economic empowerment among others. Mr Pradhan further underlined that a separate foundation will be laid to foster research across the country. He added that the government envisions the creation of Anusandhan National Research Foundation and an interest free loan of one lakh crore rupees is available for the Indian Industry. The Minister urged the students to use the funds on research and innovation.

**SINGHAL EP-I 17.02.2025**

**ADI MAHOTSAV [FOR PARIKARMA]**

The Adi Mahotsav 2025 is underway at Major Dhyanchand stadium in New Delhi. This 10 day festival aims to provide a glimpse into the rich and diverse traditional culture of the tribal communities of our country. More from our correspondent:

**VC- AKSHIT**

***Adi Mahotsav brings together over 600 tribal artisans, 500 performing artists, and 25 tribal food stalls, representing the diverse traditions of more than 30 states and Union Territories. The key highlights of Aadi Mahotsav include live demonstrations by tribal artisans from various states of the country showcasing unique tribal crafts. People visiting the festival have been shopping at the stalls of tribal paintings, dry fruits, bags, purses, wood items, handloom products, pickles and decorative items from different states stalls. An exhibitor from Jharkhand Dileshwar Lohara said that this festival is a good platform to showcase tribal traditions.***

***BYTE- Dileshwar Lohara [ON GNR MAIL]***

***Another exhibitor named Urmila Sagar from chattisgarh, who is showcsing different shapes made from steel metal, said that good facilities have been provided by the government to display her products.***

***BYTE-URMILA SAGAR [ON GNR MAIL]***

***The festival is a significant initiative under the mission to create sustainable livelihood opportunities for India's tribal communities. For Parikarma, Akshit Vedyan, Akashvani News Delhi.***

**AKSHIT/1555**

**SINGHAL EP-I 17.02.2025**

**EVE. BJP - SAM PITRODA**

BJP today said that the remarks made by Indian Overseas Congress chairman Sam Pitroda on China is a deep blow to India's identity, diplomacy and sovereignty. Addressing a press conference, party senior

spokesperson Sudhanshu Trivedi said, earlier, Congress leader Rahul Gandhi has also made a similar statement. He said, India is emerging as a powerful and influential country on the world stage under the leadership of Prime Minister Narendra Modi. He alleged that several regressive forces are conspiring to stop this unprecedented progress and development of the country. He said, the government wants good and cordial relations with every country of the world, but national self-respect, security and strength are paramount for us. He alleged that Sam Pitroda's statement is an insult for the soldiers who laid down their lives during the clash between the armies of India and China at Galwan valley.

**(BYTE- Sudhanshu Trivedi)**

Meanwhile, Congress has distanced itself from Sam Pitroda's remarks. In a social media post, Congress leader Jairam Ramesh said, the views reportedly expressed by Mr. Sam Pitroda on China are most definitely not the views of the Indian National Congress. He said, China remains the country's foremost foreign policy, external security, as well as economic challenge.

**<><>DIPENDRA/1737 HRS**

**SINGHAL::RZ EP-II 17.02.2025**

**CHENNAI - PARA ATHLETIC CHAMPIONSHIP**

Nearly 1,500 para-athletes from across India will showcase their skills when the 23rd National Para Athletics Championship begins at Jawaharlal Nehru Stadium in Chennai tomorrow. This historic event will feature para-athletes competing in 155 events by 30 teams, making it one of the largest para-athletics gatherings in the country. Among the prominent athletes set to participate are Sumit Antil (Javelin), Manoj Sabapathy (Wheelchair Racing), Manoj Singaraj (Shot Put), Mariyappan Thangavelu (High Jump), Muthu Raja (Shot Put), Hokato Sema (Shot Put), Navdeep Singh (Javelin), and Yogesh Kathuniya (Discus), among others.

PTI/1755 hrs